

వేదికపై ఆసీనులైన ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు



ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

కేసీఆర్ చిత్రంతో యువకుడు

కదనభేరి సభకు హాజరైన జనం వ్యూ

మేము ఉన్నప్పుడు ఎకరమైనా ఎండిందా?

- మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే బదనాం చేస్తారా
- ముఖ్యమంత్రి దురుసుగా మాట్లాడుతాడా
- తెలంగాణకు బీఆర్ఎస్సే రక్ష
- బండి సంజయ్‌కు, వినోద్ కుమార్‌కు ఏమైనా పోలిక ఉందా!
- పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి
- కదనభేరి సభలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

కరీంనగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేసీఆర్ ఉన్నప్పుడు రాష్ట్రంలో ఒక్క ఎకరం పొలం ఎండిందా.. ఇప్పుడు ఆ బీమారి ఎందుకు వచ్చింది.. అది పోవాలే.. మేడిగడ్డ పిల్లర్లు కుంగితే దేశమంతా ఏమో అయినట్లు పెడబొబ్బలు పెడుతూ నన్ను బదనాం చేస్తారా.. ఒక ముఖ్యమంత్రి అయి ఉండి చీరుతా, పండబెట్టి తొక్కుతా, మానవ బాంబును అవుతా అని అంటాడా, ఇవి ఒక ముఖ్యమంత్రి మాట్లాడే మాటలేనా' అని బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. కరీంనగర్ ఎస్సారార్ గ్రౌండ్‌లో మంగళవారం బీఆర్ ఎస్ కదనభేరి సభ నిర్వహించారు. ఈ సందర్భం గా కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. మూడు నెలల్లో ముఖ్యమంత్రి, మంత్రులు తొమ్మిదిసార్లు ఢిల్లీకి వెళ్లారని, వాళ్లు ఢిల్లీకి సూటు కేసులు మోసే పనిలో బిజీగా ఉన్నారని విమర్శించారు. దేశంలో 360 బిలియన్ టన్నుల బొగ్గు ఉందని, 70 వేల టీఎంసీల నీళ్లు నదుల్లో పారుతున్నాయ ని, వాటితో 40 కోట్ల ఎకరాలకు నీళ్లు ఇవ్వవచ్చని, కేంద్రంలో సవర్థవంతమైన పాలన సాగడం లేదని విమ ర్శించారు. 2001 మే 17న ఇదే మైదానం నుంచి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించామని గుర్తు చేశారు.

● **కాళేశ్వరంపై అందరికీ వివరిస్తా..**

మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే దేశంలో ఏమో జరిగినట్లు పెడబొబ్బలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఒక పన్ను ఊడిపోతే 32 పనులు ఊడగొట్టుకుంటామా అని ప్రశ్నించారు. రెండు మూడు రోజుల్లో టీవీల ముందుకు వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి అన్ని విషయాలు వివరిస్తానని చెప్పారు. గత ఏడాది మిడ్ మానేరు లోయర్ మానేరు డ్యాంలో ఈ సమయానికి నీళ్లు ఉన్నాయని, చెరువులు మత్తళ్లు దూకాయన్నారు. ఇప్పుడు కరెంటు బంద్ కావడం, రైతులు పొలాలను తగలబెట్టడం, పంటలో గొర్లు, బర్లతో ఎందుకు మేపుతున్నారో ఆలోచన చేయాలన్నారు. ఎస్సారెస్పీలో నీళ్ల లేకుంటేసింగూరు నుంచి తీసుకువచ్చిన దమ్ము మాది అని అన్నారు. కేసీఆర్‌ను బదనం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని మండిపడ్డారు.

● **అన్నింటికీ ఎగనామం పెడతారు**

తమ హయాంలో రెప్పపాటు క్షణం పాటు కరెంటు పోకుండా 24 గంటలు ఇచ్చామని, కరోనా వచ్చినా కూడా అప్పో సప్పో చేసి రైతుబంధు ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పుడు కరెంటు కటకాలు బంద్ పెడతారా, ఈ చవటలు, దద్దమ్మలు కరెంటు బంద్ చేస్తారా అని మండిపడ్డారు. 6 గ్యారంటీలు లేవు మూడు గ్యారెంటీ లేవు.. అన్నింటిని ఎగనామం పెడతారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నేతల్లో అహంకారం పెరుగుతోందని, ఇప్పుడే బీఆర్ఎస్ జెండా ఎగిరేసి ముందుకు పోదామని, ప్రజలకు కాపలదారుగా ఉందామని కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలు చేస్తే ఆనాడు నరేంద్ర మోదీ కొత్త జిల్లాలకు నవోదయ విద్యాలయాలు ఒకటి కూడా ఇవ్వలేదని, దేశంలో 150 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే, అందులో రాష్ట్రానికి ఒక్కటి కూడా ఇవ్వలేదని విమర్శించారు.

● **బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారు?**

ఎంపీ బండి సంజయ్ ఏమైనా పని చేశాడా, ఈ రాష్ట్రానికి బీజేపీ ఎంపీలు ఏమైనా తీసుకువచ్చారా అని నిలదీశారు. కరీంనగర్ కోసం వినోద్‌కుమార్ స్మార్ట్‌సిటీని, నేషనల్ హైవేలు, రైల్వే లైన్ తీసుకోవచ్చారని చెప్పారు. బండి సంజయ్‌కు వినోద్‌కు పోలిక లేదని అన్నారు. తాము ఒక పద్ధతి ప్రకారం రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయామని, దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా రైతుబంధు, రైతు బీమా పథకాన్ని అమ లు చేశామన్నారు. పరిశ్రమలు ఐటీని అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు ఆడుతూ కేసీఆర్‌పై ఏడుస్తున్నారని విమర్శించారు.

● **కరీంనగర్ పోరాటాల గడ్డ**

కరీంనగర్ పోరాటాల గడ్డ అని, చైతన్యం ఉన్న జిల్లా అని, బీఆర్ఎస్ జెండాను ఆకాశమంత ఎత్తిన గడ్డ అని కేసీఆర్ కొనియాడారు. తెలంగాణ సాధించే వరకు అండగా ఇక్కడి ప్రజలు నిలిచారని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అత్యాశకు పోయి మోసపోయి కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. సమైక్యాంధ్రులు తెలంగాణను అడ్డుకున్నప్పుడు చవట, సన్నాసి అని మాట్లాడానని, ముఖ్యమంత్రిగా తాను పదేళ్లలో ఇలాంటి దురుసు మాటలు మాట్లాడలేదని కేసీఆర్ తెలిపారు. ప్రజలు మీకు అధికారమిచ్చారని, మంచి పేరు తెచ్చుకుని మాతో పోటీ పడు అంటూ హితవు పలికారు.



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

● **ఆలోచించి ఓటు వేయాలి..**

తెలంగాణ బలంగా ఉండాలంటే బీఆర్ఎస్ ఉండాలని అన్నారు. రాష్ట్రంలో పంటలు ఎండబెట్టే పరిస్థితి వచ్చిందని, తన కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయని, సమైక్య పాలన కంటే ఈ పాలన అధ్వానంగా ఉందని అన్నారు. ఓటు తమాషా కోసం వేయవద్దని, ఆలోచించి వేయాలని సూచించారు. ప్రజల పక్షాన బలంగా నిలబడి పార్లమెంటుకు పోయే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించా లని కేసీఆర్ కోరారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వాళ్లను పోలీసులు బెదిరిస్తున్నారని, తమ హయాంలో పోలీసులను ఉపయోగిస్తే ఒక్క కాంగ్రెసో డు మిగిలే వాడు కాదన్నారు. పోలీసులు రాజకీయాలు చేయడం మానాలని హెచ్చరించారు. బీఆర్ఎస్ పని ఖతం అయ్యిందని కొన్ని బేవర్స్ ఛానళ్లలో దొంగ ప్రచారం చేస్తున్నారని, ఇక్కడ భయపడే వాళ్లు ఎవరు లేరన్నారు. వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు ఎన్నోనిధులు తెచ్చారని, బండి సంజయ్ ఏం చేశాడో చెప్పాలన్నారు. అసలు వినోద్‌కుమార్‌కు, బండి సంజయ్‌కు పోలీక ఉందా అన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో కరీంనగర్, పెద్దపల్లి అభ్యర్థులు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు, మాజీ మంత్రి మహమూద్ అలీ, మేయర్ వై సునీల్ రావు, జడ్పీ చైర్మన్లు పుట్ట మధూకర్, విజయ, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, వి సతీష్‌కుమార్, కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామక్రిష్ణారావు, చల్లా హరిశంకర్ పాల్గొన్నారు.

● **ఓట్లు అడిగే హక్కు నాకుంది..**

- బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్

కరీంనగర్ టౌన్: 'కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా రూపొందించాం.. అన్ని రోడ్లను సీసీ రోడ్లుగా మార్చాం. కేబుల్ బ్రిడ్జి, ఐటీ టవర్‌ను కరీంనగర్‌లో ఏర్పాటు చేశాం.. ఇన్ని పనులు చేసిన నాకు ఓట్లు వేయాలని అడిగే హక్కు ఉంది' అని బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళ వారం కరీంనగర్ ఎస్సారార్ కళాశాల మైదానంలో నిర్వహించిన కరీంనగర్ కదనభేరి సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో 17 ఎంపీ స్థానాలు గెలిపిస్తే కేంద్ర ప్రభు త్వాన్ని ప్రశ్నించే అవకాశం దక్కుతుందన్నా రు. కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్‌కు నిధులు మంజూరు చేయించా మన్నారు. ప్రస్తుతం సిరిసిల్ల వరకు లైన్ నిర్మాణం పూర్తయిందన్నారు. బండి సంజయ్ ఎం పీగా ఏ పనీ చేయలేదని విమర్శించారు. ఎంపీగా పార్లమెంట్‌లో 106 సార్లు తెలం గాణ, కరీంనగర్ సమస్యలు, అభివృద్ధిపై మాట్లాడా నన్నారు. కరీంనగర్‌ను అన్నిరంగా ల్లో అభివృద్ధి చేసినందుకే తాను మళ్ళీ ఓట్లు అడుగుతున్నానన్నారు. ఐదేళ్లలో ఎంపీగా తాను ఏ మి చేశానో చెబుతానని.. బండి సంజయ్ కుమార్ ఏమి చేశాడో చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణ ప్రజల కోసం ఏనాడు బీజేపీ ఎంపీ లు మాట్లాడలేదన్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే మేడిగడ్డ వద్ద కాఫర్ డ్యాం నిర్మించి రైతుల పొలాలకు నీరందించే వారన్నారు. పార్లమెంట్ సమావేశాలప్పుడు ఢిల్లీలో, ఏవైనా పనుల కోసం హైదరాబాద్‌లో ఉంటానని, ఎల్లవేళలా ప్రజలకు అందు బాటులో ఉండి సేవ చేస్తానన్నారు.


● **తెలంగాణ గొంతుకను ఎంపీగా గెలిపించాలి**

- మాజీ మంత్రి గంగుల కమలాకర్

'తెలంగాణ ప్రయోజనాలను కాపాడుకునేందుకు పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకగా వినోద్‌కుమార్ ఉండాలి. వినోద్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించుకుంటే తెలంగాణ, కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తారు. ఆయనను గెలిపించాలి' అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన కదనభేరి సభలో ఆయన మాట్లాడుతూ వినోదకుమార్ ఎంపీగా కేంద్రంపై ఒత్తిడి తీసుకు వచ్చి స్మార్ట్‌సిటీ, జాతీయ రహదారులు తీసుకువచ్చారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు.

● **కదం తొక్కిన గులాబీ దండు**

కరీంనగర్ టౌన్/సుభాష్‌నగర్: కదనభేరి బహిరంగ సభకు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి తరలివచ్చిన జనంతో జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ కళాశాల మైదానం కళకళలాడింది. తెలంగాణ సాంస్కృతిక సారథి మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, తెలంగాణ కళాకారుడు ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో కళాకారుల బృందం సాంస్కృతిక ప్రదర్శనలు చేశాయి. 5.35 గంటలకు కేసీఆర్ శాతవాహన యూనివర్సిటీకి హెలీక్యాప్టర్‌లో వచ్చిన కేసీఆర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసానికి చేరుకున్నారు. 6.30 గంటలకు వేదిక ప్రాంగణా నికి చేరుకున్న కేసీఆర్‌కు నాయ కులు, కార్యకర్త లు ఘన స్వాగతం పలికారు. 7.05కు ప్రసంగాన్ని ప్రారం భించిన కేసీఆర్ 7.40కి ముగించారు. అనంతరం కేసీఆర్‌కు అభిమానులు, కార్యకర్తలు నాగలిని బహూకరిం చారు.



PUBLIC NOTICE

This is to inform to the public at large that our Corporation has sanctioned a Term Loan of Rs. 50.00 lakhs on 27.02.2024 (Rupees Fifty Lakhs Only) to **Dr. Shenigaram Thirupathaiah,** C/o. M/s. Sahachara Children's Hospital, D.NO. 1-1-27, Gandhi Chowk, Jammikunta Main Road, Jammikunta Village & Mandal, Karimnagar District under Practicing Doctor Scheme. The loan is secured by following collateral security property.

COLLATERAL SECURITY:

Sri Shenigaram Thirupathaiah, S/o.Sri Veeraiah is offering Freehold interest in Dismantle House bearing H.No. 3-2-14 (Old No. 3-112/C) land admeasuring 577.23 sq.yds (372.23 Sq. yds + 30.00 Sq. Yds + 175.00 Sq. yds) covered by Sy. No. 661 situated at Santhoshmatha Temple Area, Jammikunta to Veennaka Road, Jammikunta Municipality, Jammikunta Village & Mandal, Karimnagar District as collateral security. The Surety is claiming title to the above property by virtue of Regd. Sale Deed Doc. No.3559/2011, dated: 11.08.2011 (SRO-Huzurabad), Regd. Sale Deed Doc. No. 5475/2018, dated: 06.10.2018 (SRO-Huzurabad) and Regd. Sale Deed Doc. No.2302/2014, dated: 11.07.2014 (Jt SRO-Huzurabad). The property is Presently commonly bounded by **North: 20 feet Wide Road (Proposed to 30 feet wide Road), South: 33 feet Wide Road, East:** House of B. Srinivas bearing H. No. 3-2-113 and Plot of Rangu Sampath, **West:** Sri Sai Hospital (Dr. P. Srikanth Reddy) and Suraksha Multispeciality Hospital (Dr. Thirupathi) & Plot of G Rajamouli.

Hence, any person/institution, banks, having any claim/right/interest or any objections for mortgage of the above property in favour of our corporation shall inform to the undersigned in writing with the documentary proof/evidence with in **7 days** of this notice, otherwise it shall be deemed that the above properties are free from encumbrance, charges, adverse claims and the Corporation will proceed further with the equitable mortgage transaction. Please note that objections received after the said notice period are not at all binding on the Corporation.

Date: 12.03.2024
Place: Karimnagar.

Sd/- ASSISTANT GENERAL MANAGER
A.P. STATE FINANCIAL CORPORATION
Opp: Dist. Collectorate Complex KARIMNAGAR,
(0878) 2243662.Mobile: 8897255433

సాగునీరు సద్వినియోగం చేసేందుకు..

- నారాయణపూర్ రిజర్వాయర్ వద్ద పకడ్బందీ ఏర్పాట్లు
- లష్కర్లు, పోలీసులతో ఎడమ కాలువ వద్ద కాపలా

గంగాధర, మార్చి 12: మెట్ట ప్రాంతమైన చొప్పదండి నియోజకవర్గ సాగునీటి అవసరాలను ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి వచ్చే నీళ్లు తీర్చుతాయి. ఒక్క మోటర్ నాలుగు రోజులు నడిపిస్తే నారాయణపూర్ రిజర్వాయర్ నిండుతుంది. రిజర్వాయర్ నీటి మట్టం 160 మిలియన్ క్యూబిక్ ఫీట్లకు చేరితే ఇస్లాంపూర్ పంపును నడిపి కొడిమ్యాల పోతారం చెరువులోకి ఎత్తి పోస్తూ, ఎడమ కాలువకు నీటిని విడుదల చేస్తారు.



డెలివరి సిస్టర్న్స్ నుంచి విడుదలవుతున్న నీరు

ఎడమ కాలువ నీరు లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపూర్, చర్లపల్లి (ఎన్) కొండయ్యపల్లి, చర్లపల్లి (ఆర్), ర్యాలపల్లి, కాచిరెడ్డిపల్లి, బూరుగుపల్లి, కొడిమ్యాల మండలం నర్సింహులపల్లి, మల్యాల మండలం బల్వంతాపూర్ రైతులకు ఉపయోగపడుతుంది. ప్రస్తుతం నీటి అవసరం ఎక్కువగా ఉన్నందున పంపులు పోస్తుండడంతో రైతులు గేట్లు ఎత్తడానికి వస్తున్నారు. దీంతో అధికారులు రెండు రోజులుగా ఎడమ కాలువ గేట్ల వద్దు లష్కర్లు, పోలీసులను కాపలా పెట్టారు.



ఎడమ కాలువ వద్ద పోలీసుల కాపలా

● **వరద కాలువ పరిస్థితి ఇది**

రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో వరద కాలువలో నీరు తగ్గిపోతోంది. కాలువలోని నీటిలో మోటర్లు తేలి కాలిపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం పొట్టదశలోని వరికి నీరు ఎక్కువగా అందించాల్సి ఉండగా కాలువలో రైతులు మోటర్లను సరి చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు రోజుల్లో వరద కాలువకు నీటిని విడుదల చేయకపోతే నాగిరెడ్డిపూర్, కొండన్నపల్లి, కురిక్యాల, రంగరావుపల్లి, తాడిజెర్రి, గర్షకుర్తి, ఆచంపల్లి గ్రామాల్లో వేలాది ఎకరాల్లో వరి ఎండిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు ఎలాంటి నష్టం జరగక ముందే కాలువకు నీటిని విడుదల చేసి పొలాలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

● **రెండో పంపు ప్రారంభం**

నారాయణపూర్ రిజర్వాయర్‌కు ఎల్లంపల్లి నీటిని పంపింగ్‌లో భాగంగా మంగళవారం రెండో పంపును అధికారులు ప్రారంభించారు. మొదటి పంపును ఆది వారం ఆన్ చేశారు. మంగళవారం రెండో పంపును ఆన్ చేశారు. మంగళవారం రాత్రికి రిజర్వాయర్ లెవల్‌కు రానున్నట్లు అధికారులు తెలిపారు. రిజర్వాయర్ నిండగానే ఎడమకాలువ కు నీటిని వదలడంతో పాటు ఇస్లాంపూర్ నుంచి కొడిమ్యాలకు నీటిని పంపింగ్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నారాయణపూర్ మత్తడి వద్ద, ఎడమ కాలువ గేట్ల వద్ద గంగాధర పోలీసులు, కరీంనగర్ బలగాలతో అధికారులు భద్రత ఏర్పాటు చేశారు.

● **గేట్ల వద్ద రైతుల గొడవ**

ఎడమ కాలువ గేట్ల వద్ద రైతులు నీటి కోసం గొడవ చేశారు. ఆదివారం రాత్రి సమయంలో కొడిమ్యాల, గంగాధరకు చెందిన రైతులు గేట్లు ఎత్తడానికి ప్రయత్నించగా అక్కడే కాపలా కాస్తున్న లష్కర్లు అడ్డుకున్నారు. లష్కర్లు అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గేట్ల వద్దకు చేరుకుని రైతులకు సర్ది చెప్పారు. నీరు పూర్తి స్థాయికి చేరుకోగానే గేట్లు ఎత్తి ఎడవకాలువకు నీరు విడుదల చేస్తామని తెలపడంతో రైతులు వెళ్లిపోయారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

సేల్స్ గర్ల్స్ కావలెను

మా షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. సంప్ర : న్యూ స్టార్ గార్మెంట్స్, అస్లామి సిటీ సెంటర్, రాజీవ్ చౌక్, కరీంనగర్. సెల్ : 95150 80148
AJK-185666

CHANGE OF NAME

★ I, DOMAKONDA RAJANNA S/O. DOMAKONDA RAJANNA R/O. H.NO. 1-125/5, VARSHAKONDA (V), IBRAHIMPATNAM (M), JAGITHYAL (D). NOW I CHANGED MY NAME AS DOMAKONDA RAJA REDDY S/O. DOMAKONDA RAJANNA.
AJK-15071

CHANGE OF SURNAME

★ I, KUMUROJU VIJAY KUMAR S/O. RAJA SRINIVAS R/O. H.NO. 9-14, JAGGA SAGAR (V), METPALLY (M), JAGITHYAL (D). NOW I CHANGED MY SURNAME AS KOMUROJI VIJAY KUMAR S/O. RAJA SRINIVAS
AJK-15071

CHANGE OF SURNAME

★ I, KUMUROJU RAJA SRINIVAS S/O. BHOOMAIAH R/O. H.NO. 9-14, JAGGA SAGAR (V), METPALLY (M), JAGITHYAL (D). NOW I CHANGED MY SURNAME AS KOMUROJI RAJA SRINIVAS S/O. BHOOMAIAH.
AJK-15071

CHANGE OF SURNAME

★ I, KUMUROJU MADHAVI W/O. RAJA SRINIVAS R/O. H.NO. 9-14, JAGGA SAGAR (V), METPALLY (M), JAGITHYAL (D). NOW I CHANGED MY SURNAME AS KOMUROJI MADHAVI W/O. RAJA SRINIVAS
AJK-15071

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30
తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20
పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00
సుధా - శాలిబండ 10.30,1.40,4.50,8.00,11.10
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10

GLOBAL CINEMAS LLP

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

SRI VIJAYA FILMS

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
తాళ్ళూరి 70 - ఇసిఐఎల్

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI PICTURES 9885291789

అదనపు కట్నం కేసు నమోదు

వీణవంక,మార్చి12: మండల కేంద్రానికి చెందిన నీల సాయి కిరణ్, మంచిర్యాల జిల్లా నస్పూర్ కాలనీకి చెందిన మారపాక రమ్య ప్రేమ వివాహం చేసుకున్నారు. రెండు నెలలుగా అదనపు కట్నం తీసుకురావాలని తనను వేధిస్తున్నట్లు రమ్య స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కిరణ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

బాలిక కిడ్నాప్ : కేసు నమోదు

రామడుగు, మార్చి 12: మండలంలోని గోపాల్‌రావు పేటలో బాలికను కిడ్నాప్ చేసిన ఓ ప్రైవేటు ఉపాధ్యాయుడిపై కేసు నమెదు చేసినట్లు స్థానిక ఎస్ఐ సురేందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గోపాల్‌రావుపేటలో ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న బాలికను అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కిడ్నాప్ చేశాడని బాలిక తల్లి దండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రైవేటు ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కాలువ నీటి కోసం రైతుల రాస్తారోకో



చొప్పదండిలో రాస్తారోకో చేస్తున్న రైతులు

చొప్పదండి, మార్చి 12: తమ పంటలకు కాలువ నీరు అందడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చేశారు. చొప్పదండి శివారులో డి87 కాలువ వద్ద రాయపట్నం రహదారిపై మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లితో పాటు మండల రైతులు రాస్తారోకో చేశారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ నీటిని వారబందీ పద్ధతిలో అయకట్టుకు అందిస్తున్నారని డి-87 కాలువకు నీటిని వదిలినా చివరి పొలాలకు నీరు అందడం లేదని పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువ చివరి పొలాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు.అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కాగా చామనపల్లి రైతులతో పాటు కాలువ ఆయకట్టు పరిధిలోని పలు గ్రామాల రైతులు ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

ఈశ్వర్ 70 - అత్తాపూర్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్
సంగీత 70 - ఆర్.సి.పురం
శివశక్తి 70 ఎంఎం - కాప్రా
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
రంగ 70 ఎంఎం - జీడిమెట్ల
వైజయంతి 70 ఎంఎం - నాచారం
అలంకార్ 70 - లంగర్‌హౌస్
సాయిరంగ 70 - మియాపూర్
శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్
శ్రీదేవి 70 - చిలకలగూడ
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
గణేష్ 70 ఎంఎం - శంషాబాద్
మహేశ్వరి 70 - మహేశ్వరం
తారకరామ 70ఎంఎం - కాచిగూడ
సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం
శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ
విజేత 70 ఎంఎం - బోరబండ
SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు
వెంకటసాయి 70ఎంఎం - కీసర
వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల
శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ

BHUVANESHWARI PICTURES

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

NAVODAYA PICTURES 9505093322, 9848028739

మండలాధ్యక్షులపై అవిశ్వాసాలు పెట్టొచ్చు

» నోటీసులు ఇచ్చే అధికారం ఆర్డీవోలకు ఉంది

» హైకోర్టు స్పష్టీకరణ .. పలువురి దావాల కొట్టివేత

హైదరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు వ్యతిరేకంగా వచ్చిన అవిశ్వాస తీర్మానాలపై సమావేశాలు నిర్వహించే అధికారం ఆర్డీవోలకు ఉందని హైకోర్టు తేల్చిచెప్పింది. పలు మండలాల అధ్యక్షులు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేసింది. తమకు వ్యతిరేకంగా అవిశ్వాస సమావేశాలు నిర్వహించేలా ఆర్డీవోలు నోటీసులు జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ.. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ ఎంపీపీ ఉమాదేవి, రామన్నపేట్ ఎంపీపీ జ్యోతి, మద్నూర్ ఎంపీపీ లక్ష్మీబాయి, రామారెడ్డి ఎంపీపీ దశరథ్‌రెడ్డి, వరంగల్ జిల్లా గీసుకొండ ఎంపీపీ సౌజన్య, రంగారెడ్డి జిల్లా మర్రిగూడ ఎంపీపీ మోహన్‌రెడ్డి, సరూర్‌నగర్ ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, నల్లగొండ జిల్లా చండూర్ ఎంపీపీ పల్లె కల్యాణి, కరీంనగర్ జిల్లా రామడుగు ఎంపీపీ కలగంటి కవిత, ఆదిలాబాద్ జిల్లా ఏలూరు సారంగాపూర్ మండల ఉపాధ్యక్షుడు, జనగాం జిల్లా మల్యాల ఎంపీపీ విమల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ఎంపీపీ సువర్ణ, డిచ్‌పల్లి ఎంపీపీ శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలానికి చెందిన సుజాత, ప్రభాకర్ తదితరులు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. ఆర్డీవోల నుంచి తమకు అవిశ్వాస నోటీసులు అందాయని, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 263 ప్రకారం ఆ నోటీసులు ఇచ్చే అధికారం ఆర్డీవోకు లేదని పేర్కొన్నారు. ఈ నోటీసులను కొట్టివేయాలని కోరారు. విచారణ చేపట్టిన జస్టిస్ కే శరత్ ధర్మాసనం నోటీసులు జారీ చేసే అధికారం ఆర్డీవోలకు ఉందని తెలిపింది. సాంకేతిక కారణాలు చూపించి అవిశ్వాసాన్ని తప్పించుకోలేరని పేర్కొంది.

గుదిబండగా కరెంటు ఒప్పందాలు

ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తును వాడకున్నా.. రూ.వందల కోట్లలో బిల్లుల బకాయిలు.. న్యాయ విచారణకు సర్కారు నిర్ణయం

» జస్టిస్ నర్సింహారెడ్డితో కమిషన్

» యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్లపైనా విచారణ



హైదరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): గుదిబండగా మారిన ఛత్తీస్‌గఢ్ కరెంటు ఒప్పందాల దుమ్మును దులపాలని రేవంత్‌రెడ్డి సర్కారు నిర్ణయించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటును కొనుగోలు చేయకున్నా.. ప్రస్తుతం ఒక్కయూనిట్ సరఫరా లేకున్నా.. వేల కోట్లలో బిల్లులు కట్టాల్సి రావడంపై న్యాయ విచారణకు ఆదేశించింది. ఇందుకోసం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డితో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అంతేకాదు.. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్లపైనా ఈ కమిషన్ విచారణ జరుపుతుంది.

ఇదీ ఛత్తీస్‌గఢ్ కరెంటు కథ?

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక.. విద్యుత్తు అవసరాలను తీర్చాలనే ఉద్దేశంతో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం 2015 సెప్టెంబరు 22న ఛత్తీస్‌గఢ్‌లోని 1,000 మెగావాట్ల మార్వా ప్లాంట్ నుంచి 12 ఏళ్ల పాటు విద్యుత్తు కొనుగోలుకు ఒప్పందాలను కుదుర్చుకుంది. ఈ మేరకు పీపీఏ కింద తెలంగాణ డిస్కమ్‌లు, సీఎస్‌పీడీసీఎల్(ఛత్తీస్‌గఢ్) ఒప్పందాలపై సంతకాలు చేశాయి. అప్పట్లోనే విద్యుత్తు ఉద్యోగుల జేఏసీ అభ్యంతరాలు వ్యక్తం చేసినా.. ప్రభుత్వం కౌంటర్ సమర్థనలను చేయిస్తూ.. ముందుకెళ్లింది. ఇక ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు సరఫరాకు వీలుగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్(పీజీసీఐఎల్)తోనూ ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు ఛత్తీస్‌గఢ్ కరెంటును కొనుగోలు చేయకపోవడంతో.. పెనాల్టీ కింద రూ.300 కోట్లను పీజీసీఐఎల్‌కు చెల్లించాలని కేంద్ర విద్యుత్తు నియంత్రణ మండలి(సీఈఆర్‌సీ) ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు.. బకాయిల పేరుతో మార్వా ప్లాంట్ నుంచి విద్యుత్తు సరఫరా జరగకున్నా.. పాయింట్ ఆఫ్ కనెక్షన్ చార్జీలు(పీవోసీ) రూపంలో ఏటా రూ.400 కోట్ల నుంచి రూ.450 కోట్లను చెల్లించాల్సి వస్తోంది. స్థిర చార్జీల భారం కూడా తెలంగాణ డిస్కమ్‌లను వీడడం లేదు. 2020-21లో రూ.828.13 కోట్లు, 2021-22లో రూ.394.98 కోట్ల మేర స్థిరచార్జీలను చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం కాస్తా లేట్‌పేమెంట్‌తో కలుపుకొని రూ.3,576.89 కోట్లకు పెరిగినట్లు ఛత్తీస్‌గఢ్ చెబుతుండగా.. అది కేవలం రూ.2,100 కోట్లేనని తెలంగాణ డిస్కమ్‌లు వాదిస్తున్నాయి. కరెంటు బిల్లుల బకాయిలున్నాయంటూ రెండేళ్ల క్రితమే ఛత్తీస్‌గఢ్ కరెంటు సరఫరా నిలిచిపోయింది. నిజానికి తెలంగాణ డిస్కమ్‌లు 2021-22లో 1,631 మిలియన్ యూనిట్లు(కేవలం 19%) కొనుగోలు చేశాయి. 2022-23 ద్వితీయార్థంలో 2,713 మిలియన్ యూనిట్ల(31%) విద్యుత్తును కొనాలని అంచనాలు వేసినా.. ఆ పరిస్థితి లేదని తేలిపోయింది. 2023-24లో 78% విద్యుత్తు కొంటామనే అంచనాలున్నాయి. ఛత్తీస్‌గఢ్ డిస్కమ్‌లు బకాయిల పేరుతో ఆ మేరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేశాయి. రెండేళ్లుగా కరెంటు సరఫరా లేకున్నా.. 12 ఏళ్ల పాటు విద్యుత్తు కొనుగోలు ఒప్పందం బూచీగా ఇప్పుడు తెలంగాణ డిస్కమ్‌లపై భారం పడే ప్రమాదం ఉంది. ఒప్పందంలో ఇంకా ఆరేళ్లు మిగిలే ఉన్నాయి. పీపీఏ ఒప్పందం ప్రకారం విద్యుత్తును కొనకుంటే.. ఛత్తీస్‌గఢ్ డిస్కమ్‌లు ఆ కరెంటును ఓపెన్‌యాక్సెస్‌లో విక్రయించుకోవచ్చు. ఒకవేళ తెలంగాణ ఒప్పందం కంటే.. ఓపెన్‌యాక్సెస్ విక్రయం తక్కువ ధరలో ఉంటే.. ఆ భర్తీని తెలంగాణ డిస్కమ్‌లు పూడ్చాల్సి ఉంటుంది. ఇప్పుడు ఈ బకాయిలన్నీ తెలంగాణ డిస్కమ్‌ల పాలిట గుదిబండగా మారాయి. దీనిపై తెలంగాణ డిస్కమ్‌లు 2018లో విద్యుత్తు అప్పిలేట్ ట్రిబ్యునల్(అప్టెల్)ను ఆశ్రయించినా.. ఆ కేసు తేలే దాకా ఇబ్బందులు తప్పేలా లేవు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఈ తొందరపాటు ఒప్పందాలపై ఇప్పుడు రేవంత్ సర్కారు విచారణ జరిపించనుంది. మరోవైపు.. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్లను వినియోగించుకోవాలా? వదిలేయాలా? అంటూ ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. భద్రాద్రిలో ఒక్కో ప్లాంట్ 270 మెగావాట్ల సామర్థ్యంతో.. మొత్తం నాలుగు ప్లాంట్లు 1,080 మెగావాట్లను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్లాంట్‌పై అప్పట్లోనే తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ అందుబాటులో ఉన్నా.. సబ్-క్రిటికల్ టెక్నాలజీతో ప్లాంట్ కట్టడంపై నిపుణులు విమర్శలు చేశారు. 4 వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి ప్లాంట్ ఇంకా నిర్మాణంలోనే ఉంది. ఇక్కడ కూడా భూసేకరణ, టౌన్‌షిప్‌ల నిర్మాణం, సబ్-కాంట్రాక్టుల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ అంశాలపైనా జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ విచారణ జరపనుంది.

ఫలించిన 15 ఏళ్ల నిరీక్షణ

» రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల డీఎస్సీ 2008 అభ్యర్థుల హర్షం

» కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరిగిందని ఆనందం

హైదరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ 2008లో అర్హత పొంది, నియామకాలు పొందని అభ్యర్థులకు కనీస వేతనాల పద్ధతిలో ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తాము 15 ఏళ్లుగా పడుతున్న కష్టాల నుంచి ప్రభుత్వ ప్రకటనతో ఉపశమనం కలిగిందన్నారు. మంగళవారం సచివాలయంలోని మీడియా పాయింట్ వద్ద అభ్యర్థులు, అసోసియేషన్ ప్రతినిధులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... దశాబ్దంనర కాలంగా ఎదురుచూపులు నేడు ఫలించాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తమకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి, తమకు కాంట్రాక్ట్ పద్ధతిలో అయినా ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకొచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తమకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశంతో పాటు ఇతర అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. త్వరగా విధివిధానాలు ప్రకటించాలని వారు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 'డీఎస్సీ 2008 అసోసియేషన్' అధ్యక్షుడు ఉమామహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మాకు ఉద్యోగాలు ఇవ్వండి

» డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ టీచర్ల మొర

» వేర్వేరు సమస్యలపై 'ప్రజావాణి'కి 1470 అర్జీలు



పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న బాలుడు గౌతమ్

సికింద్రాబాద్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): తమకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలంటూ డీఎస్సీ 1998లో అర్హత సాధించిన ఉపాధ్యాయులు ప్రభుత్వానికి మొర పెట్టుకున్నారు. 1998 డీఎస్సీలో నియామక ప్రక్రియ లోపభూయిష్టంగా జరిగిందని, ఎన్నికలు రావడంతో 1999లో డీఎస్సీ ప్యానల్‌ను రద్దు చేశారన్నారు. దాంతో డీఎస్సీ-98లో క్వాలిఫై అయిన అభ్యర్థులు ఉద్యోగావకాశాలు కోల్పోయారని తెలిపారు. ఈ మేరకు ప్రజాభవన్‌కు తరలివచ్చిన పలువురు అభ్యర్థులు ప్రజావాణిలో అర్జీ పెట్టుకున్నారు. ఇదే కాదు.. రేషన్ కార్డులు, పెన్షన్లు, ధరణి సమస్యలు, ఉద్యోగాలు, వైద్యంతోపాటు వేర్వేరు సమస్యలపై ప్రజావాణికి మంగళవారం 1,470 అర్జీలు వచ్చాయి. ఇందులో రెవెన్యూ పరమైన సమస్యలు 327, ఇంటి కోసం 251, పంచాయతీరాజ్ విభాగానికి 200, మైనార్టీ వెల్ఫేర్ సంబంధించి 145అర్జీలు ఉన్నాయి. ఆయా దరఖాస్తులను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జీ.చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి దివ్య, ఇతర అధికారులు ప్రజలను స్వీకరించారు. సంబంధిత విభాగాల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాగా, పుట్టుకతో అంగవైకల్యంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేయాలని నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన దండు గౌతమ్ (13) దరఖాస్తు చేసుకున్నాడు. ఆరో తరగతి విద్యార్థి అయిన గౌతమ్ లేచి నిలబడాలన్నా, కూర్చోవాలన్నా ఇతరులపై ఆధారపడే స్థితిలో ఉన్నాడు. అలాగే, రైలు ప్రమాదంలో తగిలినగాయాల వల్ల తన కాలు, చెయ్యి పని చెయ్యడం లేదని, ఆర్థిక సమస్యల్లో ఉన్న కుటుంబాన్ని పోషించుకునేందుకు తనకు ఉద్యోగం ఇప్పించాలని నాంపల్లి నేతాజీనగర్‌కు చెందిన జి.శశికాంత్ దరఖాస్తు చేసుకున్నారు. ఉప్పల్‌కు చెందిన పలువురు వృద్ధ మహిళలు తమకు పెన్షన్ మంజూరు చేయాలని, అంబర్‌పేటకు చెందిన పలువురు మహిళలు రేషన్ కార్డు కోరుతూ అర్జీలు పెట్టారు. కాగా, తమ ఉద్యోగాన్ని క్రమబద్ధీకరించాలని, వేతనాన్ని రూ.19,500కు పెంచాలని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్ స్వీపర్లు అర్జీ చేసుకున్నారు. గత ప్రభుత్వం తీరు వల్ల 1500 మంది అభ్యర్థులు ఉద్యోగాలు లేక అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన జూనియర్ లైన్‌మెన్లు అభ్యర్థించారు. బేగంపేట్‌లోని ఈశ్వరీయ విశ్వ విద్యాలయ కేంద్రంలో నిర్వహించే ఆధ్యాత్మిక తరగతులకు తమను రానివ్వడం లేదంటూ పలువురు మహిళలు ఫిర్యాదు చేశారు.



అంటువ్యాధుల నివారణ కోసం నిర్మించబోయే ప్రయోగశాల భూమిపూజలో పాల్గొన్న వివిధ రంగాల ప్రముఖులు

అంటువ్యాధుల నివారణకు ప్రయోగశాల

» 25 కోట్లతో ఐఐపీహెచ్ ఆవరణలో ఏర్పాటు

» హిమాయత్‌సాగర్‌లో భూమిపూజ

» భవిష్యత్‌లో పలు పరిశోధనలు

రాజేంద్రనగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటువ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు హిమాయత్‌సాగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్(ఐఐపీహెచ్) ఆవరణలో రూ.25 కోట్లతో ప్రయోగశాల(సైరస్ పూనావాలా సెంటర్ ఫర్ ఇన్‌ఫెక్షియస్ డిసీజెస్ అండ్ పాండమిక్ ప్రిపేర్డ్‌నెస్) నిర్మించనున్నట్లు ఐఐపీహెచ్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ మధుబాల రెంటల తెలిపారు. ఈ సెంటర్‌కు భూమిపూజను విల్లో పూనావాలా ఫౌండేషన్ సీఈవో జస్వీందర్ నారంగ్, ఇంటర్నేషనల్ పబ్లిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ సి. శ్రీనివాస రాజు, ఐఐపీహెచ్ చీఫ్ మెంటార్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సంజయ్ జొడెపె, యూఎస్ఏకు చెందిన డాక్టర్ అనిల్ కౌల్‌తో కలిసి మంగళవారం నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ సెంటర్ అంటువ్యాధులను ఎదుర్కోవడానికి అంకితమైన మార్గదర్శక కేంద్రంగా పనిచేస్తుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలను సూచించడంలో ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్ వారు క్యాన్సర్ స్క్రీనింగ్ ఎక్స్‌ప్రెస్ పేరుతో సుమారు రూ.10 కోట్ల విలువ చేసే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే బస్సును ఐఐపీహెచ్‌కు బహూకరించారు. ఈ బస్సులో ఇక మీదట గ్రామాల్లో తిరుగుతూ మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

మూడు బోర్లు వేసి అప్పుల పాలై రైతు ఆత్మహత్య

» మెదక్ జిల్లాలో కిష్టాపూర్‌లో ఘటన

» విద్యుదాఘాతంతో మహిళా రైతు, ఎలక్ట్రీషియన్ మృతి

చేగుంట, అడ్డగూడూరు, కోదాడ రూరల్, మార్చి 12: చేతికొచ్చే సమయంలో పంట ఎండిపోకూడదని మూడు బోర్లు వేయించినా చుక్క నీరు రాకపోగా.. అప్పుల పాలవ్వడంతో కలత చెందిన ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. మెదక్ జిల్లా చేగుంట మండల పరిధి కిష్టాపూర్‌కు చెందిన కుర్మ స్వామి(30) అనే రైతు తన పొలంలోని చెట్టుకు మంగళవారం ఉరి వేసుకుని మరణించాడు. కుర్మ స్వామి తనకున్న నాలుగు ఎకరాలలో వరిసాగు చేస్తున్నారు. పంటను కాపాడుకునేందుకు మూడు బోర్లు వేశారు. బోర్లు వేసేందుకు, పంట సాగుకు సుమారు నాలుగు లక్షల అప్పు చేశారు. నీళ్లు రాక పొలం ఎండిపోగా, అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుర్మ స్వామికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, పొలంలో కింద పడి ఉన్న 11కేవీ త్రీఫేజ్ మెయిన్ వైరును తొక్కి విద్యుదాఘాతానికి గురై యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం జానకీపురం గ్రామానికి చెందిన బోనాల లక్ష్మి(40) అనే మహిళా రైతు ప్రాణాలు కోల్పోయారు. లక్ష్మి రోజు మాదిరిగా మంగళవారం సాయంత్రం పొలంకు వెళ్తున్న క్రమంలో ప్రమాదానికి గురయ్యారు. ఇక, సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన షేక్ జానీమియా(35) అనే ఎలక్ట్రీషియన్ తన ఇంట్లో తెగిన విద్యుత్ తీగకు మర్మమతుల చేస్తూ విద్యుదాఘాతానికి గురై మరణించాడు.

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో 4,356 అధ్యాపక పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

» కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నియామకం

» నోటిఫికేషన్ జారీ.. 16న వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

» నాణ్యమైన విద్యే లక్ష్యం: మంత్రి దామోదర

పోస్టులు	ఖాళీల సంఖ్య	వేతనం (రూ.లలో)
ప్రొఫెసర్	498	1,90,000
అసోసియేట్ ప్రొఫెసర్	786	1,50,000
అసిస్టెంట్ ప్రొఫెసర్	1459	1,25,000
సీనియర్ రెసిడెంట్స్	1201	92,575
ట్యూటర్స్	412	55,000

హైదరాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 26 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అధ్యాపకుల కొరత తీర్చేందుకు రేవంత్ రెడ్డి సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. 2021 అక్టోబరు నుంచి ఖాళీగా ఉన్న 4,356 టీచింగ్ పోస్టులను కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయాలన్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ జీవో ఎంఎస్ నం.98 విడుదల చేసింది. ఇందులో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్, సీనియర్ రెసిడెంట్ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీతో ఏటా సర్కారుపై అదనంగా రూ.634 కోట్ల భారం పడుతుందని మంత్రి తెలిపారు. మెడికల్ కాలేజీల్లోని అధ్యాపకుల నియామకాలన్నీ జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీల ద్వారా సత్వరమే చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో వైద్య కళాశాలల బలోపేతం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. జాతీయ వైద్య కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన విద్య అందించడానికి పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. కాగా, కాలేజీల వారీగా పోస్టుల వివరాలను ఆయా కాలేజీల వెబ్‌సైట్లలో పొందుపర్చారు. కాలేజీల వెబ్‌సైట్ల వివరాలు డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌లో (htpps://dme.telangana.gov.in) ఉన్నాయి. అన్ని కాలేజీల్లో ఈ నెల 16న వాక్-ఇన్-ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అర్హతలున్న అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

లోక్‌సభ ఎన్నికలకు ఖర్గే దూరం!

» ఒక నియోజకవర్గానికే పరిమితం కాదలుచుకోలేదు: ఏఐసీసీ చీఫ్

» దేశవ్యాప్తంగా దృష్టి పెడతానని వెల్లడి

» గుల్బర్గా నుంచి అల్లుడిని దింపే చాన్స్

న్యూఢిల్లీ, మార్చి 12: ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున ఖర్గే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండే అవకాశం కనిపిస్తోంది. ఈ ఎన్నికలు అత్యంత కీలకమని, పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. తాను కూడా పోటీ చేస్తే ఒక నియోజకవర్గంపైనే దృష్టి పెట్టి, అక్కడే పరిమితం కావాల్సి ఉంటుందని ఖర్గే అభిప్రాయపడ్డారు. అయితే, పార్టీ వర్గాలు మాత్రం ఆయన పోటీ చేయాలని కోరుకుంటున్నాయి. ఈ ఎన్నికలను వదులుకోకూడదని, పోటీలో ఉండే పార్టీని ముందుండి నడిపించాలని వారు చెబుతున్నారు. కానీ, వీరి వాదనను ఖర్గే తోసిపుచ్చుతున్నారు. "రానున్న ఎన్నికలు అత్యంత కీలకం. పార్టీ చీఫ్‌గా ఒకే నియోజకవర్గానికి పరిమితం కాలేను. దేశవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలపైనా దృష్టిపెట్టాల్సి ఉంది" అని ఖర్గే తెలిపారు. కర్ణాటకలోని గుల్బర్గా నియోజకవర్గం నుంచి ఖర్గేని రంగంలోకి దింపాలని గత వారం జరిగిన సమావేశంలో నేతలు ఏకగ్రీవంగా భావించారు. ఈ నేపథ్యంలో ఆయన పేరును జాబితాలోనూ చేర్చారు. అయితే, ఖర్గే పోటీకి దూరంగా ఉండి, ఈసారి తన అల్లుడు రాధాకృష్ణన్ దొడ్డమానిని బరిలో నిలపాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. గుల్బర్గా నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు విజయం సాధించిన ఖర్గే 2019 ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. అప్పటి నుంచి ఆయన రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పెద్దల సభలో విపక్ష నాయకుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. మరో నాలుగేళ్లు ఆయన పదవీ కాలం ఉంది. ప్రస్తుతం ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే సిద్దరామయ్య మంత్రి వర్గంలో కేబినెట్ మంత్రిగా ఉన్నారు. తొలుత ప్రియాంక్‌ను పార్లమెంటు బరిలో నిలపాలని అనుకున్నా.. తర్వాత ఈ నిర్ణయాన్ని పార్టీ వెనక్కి తీసుకుంది. ఇదిలా వుంటే, ఖర్గే కనుక పోటీ చేయకపోతే, ఏఐసీసీ అధ్యక్షులుగా ఉండి ఎన్నికలకు దూరంగా ఉన్న వారిలో ఈయనే తొలి నాయకుడు అవుతారు.

SUPER HIT నేడే చూడండి


దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15



ADVANCE BOOKING NOW OPEN
PRASADS Necklace Road. | AMB Gachibowli. | Ameerpet
PVR: Inorbit Mall - Cyberabad | Sujana Forum Mall - Kukatpally | Icon Hitech - Madhapur | Next Galleria Mall - Panjagutta | Irrum Manzil Mall | Moosaram Bagh | Antrium Mall - Gachibowli | Venu Mall - Nizamabad | S2 Cinemas - Warangal
INOX: GVK One - Banjara Hills | MP Mall - Kachiguda | Ashoka One Mall - Kukatpally Y Junction | GSM Mall - Miyapur | Sattva Necklace - Kavadiguda | Orchid - Gulbarga
cinépolis: Lulu Mall - Kukatpally | Mantra Mall - Attapur | CCPL-Malkajgiri | Sudha - Shah Alibanda | DSL Mall - Uppal
Balanagar | Shalini Shivani - Dilsukhnagar Raichur.
ASIAN: Cineplanet Kompally | M Cube - Attapur | Cine Square - Uppal
MOVIETIME Gachibowli | MOVIE MAX AMR, ECIL Secunderabad
TIVOLI Secunderabad. | INDRA Sapna Multiplex, Bidar
and other cinemas
SCAN THIS QR CODE TO BOOK YOUR TICKETS NOW ON bookmyshow

నేడే చూడండి

సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్చన 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00.2.00.6.00.9.00
శ్రీనివాస టాకీస్ - నర్సాపూర్ 11.00.2.00.6.00.9.00
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

SUPER HIT నేడే చూడండి

శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15am

పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరిగేనా?

వీణవంక, మార్చి12: న్యాయం కోసం వీణవంక మండల కేంద్రంలోని పోలీస్‌స్టే షన్‌కు వెళ్లాలంటేనే సామాన్యులు భయపడే పరిస్థితి ఉందని ప్రజల్లో చర్చ సాగుతోంది. ఎస్సైలు మారుతున్నా చాలాకాలంగా స్టేషన్‌లో తిష్టవేసిన కానిస్టేబుళ్లు స్టేషన్‌కు వస్తున్న సామాన్యుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సమస్యల పరిష్కారం కోసం వస్తే డబ్బులు ఇవ్వనిదే కనీసం దరఖాస్తు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామాల్లోని కిరాణ దుకాణాలు, బెల్టుషాపు నిర్వాహకుల నుంచి గత దసరా పండుగ సందర్భంగా కొంత మంది కానిస్టేబుల్‌లు భారీగా వసూళ్లకు పాల్పడి నట్లు గ్రామాల్లో చర్చ జరిగింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలుగజేసుకొని అవినీతికి పాల్పడుతున్న కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకుని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే సామాన్యులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రంజాన్‌మాసం ప్రారంభం

కరీంనగర్ కల్చరల్, మార్చి 12: రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం ముస్లింలు ఉపవాస దీక్షలను ప్రారంభించారు. తెల్లవారుజాము నుంచే ఖురాన్ పఠనం, మసీదులు, ఇళ్లలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మరో వైపు వివిధ వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్ళతో మార్కెట్‌లో కూడా సందడి కనిపించింది.

కేసీఆర్‌కు గదను బహూకరించిన వెంకటేశ్వర్‌రావు



కేసీఆర్‌కు గదను బహూకరిస్తున్న వీర్ల వెంకటేశ్వర్‌రావు

కరీంనగర్ టౌన్, మార్చి 12: కరీంనగర్ కదనభేరి బహిరంగ సభలో పాల్గొన్న మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రామడుగు సింగిల్‌విండో చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు గదను బహూకరించి సన్మానించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఇక్కడే కేసీఆర్ శ్రీకారం చుట్టడంతో గదను బహూకరించి విజయతథ్యమని, వినోద్‌కుమార్ ఎంపీగా గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

కదనభేరి సభ సాక్షిగా అబద్ధాలు చెప్పిన కేసీఆర్

-ఎంపీ బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, మార్చి 12: కరీంనగర్‌లో కదనభేరి సభ సాక్షిగా కేసీర్, మాజీ ఎంపి వినోద్‌కుమార్‌లు అన్ని అబద్ధాలు, అవాస్తవాలు మాట్లాడారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఎంపీ ఎన్నికల్లో ఓట్ల కోసం పచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా దిగిరాలేదన్నారు. వారు చెప్పిన అబద్ధాలను ప్రజల ముందు ఉంచుతామన్నారు.

ఓటమి భయంతో కేసీఆర్ వణికిపోతున్నారు

-మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్, మార్చి 12 : కాంగ్రెస్ ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక ఓటమి భయంతో కేసీఆర్ వణికిపోతున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో విమర్శిం చారు. కరీంనగర్ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ అధికారం పోయి 100 రోజులు కూడా కాలేదని, ప్రజలు ఇచ్చిన షాక్‌తో అప్పుడే గతాన్ని మర్చిపోయాడన్నారు. కేసీఆర్‌ది కుటుంబ పాలనగా పేర్కొన్నారు.

రెడ్డి, వైశ్య కార్పొరేషన్ల ఏర్పాటుపై హర్షం

సుభాష్‌నగర్, మార్చి 12: రెడ్డి, వైశ్య కార్పొరేషన్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో ఆమోదిం చడం పట్ల ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఓసీ సామా జిక సంఘాల పోరాటాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి, వైశ్య సామాజిక వర్గాల పేదల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు.

●కరీంనగర్ అర్బన్, మార్చి 12: రాష్ట్ర ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల పెన్షనర్ బోర్డు మాజీ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ ఉమ్మడి జిల్లా మా ప్రధాన కార్యదర్శి కటకం వెంకటరమణ, ఆర్యవైశ్య యువ నాయకుడు నార్ల కార్తీక్‌లు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులలోని పేదలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు వారు ఈసందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

హుజూరాబాద్‌రూరల్, మార్చి 12: సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని కేసీ క్యాంపులో గల రైతు వేదిక కార్యాలయంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాగులో రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. రైతులు సాగురంగంలో ఎదుర్కొంటున్న పలు సందేహాలను వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు పరిష్కారం చూపారు. ప్రతి మంగళ వారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సందేహాలు నివృత్తి చేయనున్నట్లు తెలిపారు. ఉద్యాన అధికారి ఐలయ్య, టీ ఫైబర్ సాంకేతిక సహాయకుడు లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

19న సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

హుజూరాబాద్, మార్చి 12: హుజూరాబాద్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఈ నెల 19వ తేదీన 17వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సదానందం తెలిపారు. 19న విఘ్నేశ్వర పూజ, పూణ్యాహవచనం, అఖండ దీపారాధన, 20న వంటశాల నిర్మాణానికి విరాళం ఇచ్చిన దాతలకు సన్మానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు రోజులు మహాఅన్నదాన కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు తనుగులలో విద్యుత్ అదాలత్

జమ్మికుంట రూరల్, మార్చి 12: జమ్మికుంట మండలం తనుగుల గ్రామం లోని సబ్‌స్టేషన్‌లో 13న విద్యుత్ అదాలత్ ఏర్పాట్లు చేస్తున్నట్లు సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్ కె తిరుమల్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో అన్ని విద్యుత్ సమస్యలపై దరఖాస్తులు అందించవచ్చని తెలిపారు. ఉదయం 10.30గంటల నుంచకి మధ్యాహ్నం 1గంట వరకు ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కదనభేరి సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

హుజూరాబాద్, మార్చి 12: హుజూరాబాద్ పట్టణం నుంచి బీఆర్ఎస్ శ్రేణు లు మంగళవారం కరీంనగర్‌లో నిర్వహించిన కదనభేరి సభకు భారీగా తరలి వెళ్లారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రైవేట్ వాహనాలు, బస్సులలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు.

● శంకరపట్నం: కదనభేరి సభకు శంకరపట్నం మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, వాహనాలలో కరీంనగర్‌కు తరలివెళ్లారు.

● జమ్మికుంట: జమ్మికుంట నుంచి కదనభేరి సభకు బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

● వీణవంక: మండలంలోని 26 గ్రామల నుంచి కరీంనగర్‌లో నిర్వహించిన కదనభేరి సభకు దాదాపు రెండు వేల మంది నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. పాడి కౌశిక్‌రెడ్డి మండలం నుంచి భారీగా శ్రేణులను తరలించారు. కార్యక్రమములో నాయకులు మావురపు విజయభాస్కర్‌రెడ్డి, ముసిపట్ల తిరుపతి రెడ్డి, మాడ సాధవరెడ్డి, కొత్తిరెడ్డి కాంతారెడ్డి, కామిడి శ్రీనివాస్‌రెడ్డి తరలివెళ్లారు.

● చిగురుమామిడి : కరీంనగర్‌లో జరిగిన బీఆర్ఎస్ కదనభేరి సభకు మండలం నుంచి మంగళవారం దాదాపు 3వేల మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లినట్లు పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య తెలి పారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత-శ్రీని వాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, అకావరం శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తులపై కేసు

హుజూరాబాద్, మార్చి 12: గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు టౌన్ సీఐ బొల్లం రమేష్ తెలిపారు. కొత్తపల్లి, తుమ్మనపల్లి గ్రామాల్లో తనిఖీ చేపట్టి మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అంగన్‌వాడీల్లో బయోమెట్రిక్‌ను ఉపసంహరించుకోవాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

సుభాష్‌నగర్, మార్చి12: అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పద్ధతిని ప్రవేశపెట్టాలన్న ఆలోచనను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ అన్నారు. మంగళ వారం యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం దుర్వినియోగం కాకూడదని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశొ ఎట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధి కారులను ఆదేశించారని తెలిపారు. అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్‌ను దొంగలుగా చిత్రీక రించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఐసీడీ ఎస్‌కు బడ్జెట్‌ను పెంచి ఎలా బలోపేతం చేయాలనే విషయాలను సమావేశంలో చర్చించడం లేదన్నారు. 48సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను కూడా చర్చిం చడం లేదన్నారు. వాటిని పక్కనపెట్టి పేద ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న వారిని అవినీతి పరులంటూ ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. అంగన్ వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు, ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు ఒకపూట బడి నిర్వహించాలని, మేనెల అంతా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు వేసవి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి అనేక సార్లు తీసుకెళ్ళా మన్నారు. ప్రభుత్వం ఆ హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ ధర్నాలో యూనియన్ నాయకులు మంగ, మమత, కాత్యాయని, శారద, శ్రీలత, సునీత, వనజ, శిరీష, శోభ, శ్రీదేవి, కవిత, హరిప్రియ, వాణి, రమాదేవి, ప్రవంతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

గణేశ్‌నగర్, మార్చి 12: ప్రతి ఒక్కరూ సీపీఆర్(కార్డియో పల్మనరీ రిససిటేషన్)పై అవగాహన కలిగి ఉండాలని రెనే ఆసుపత్రి వైద్యులు అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళవారం హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో రెనే హాస్పిటల్ వారు బేసిక్ లైఫ్ సపోర్ట్ స్కిల్‌పై సీపీఆర్ అవగాహన సదస్సు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారు స్వామి ఆర్థోపెడిషన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర చారి, పల్మనాలజిస్ట్, డాక్టర్ నర్రా యుగంధర్, క్రిటికల్ కేర్ హెచ్‌ఓడి పాల్గొన్నారు. డాక్టర్ యుగంధర్ సీపీఆర్‌ను ఎవరికి ఏ పరిస్థితులలో ఎలా చేయాలో వివరించారు.

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.శ్రీలక్ష్మి, జనరల్ మేనేజర్ అరవిందరావు కోఆర్డినేటర్ కొత్తపల్లి శ్రీనివాస్, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ ఆర్. జ్యోతిర్మయి, హెల్త్ క్లబ్ మెంబర్స్ ఎన్.సంగీతారాణి, జి.శ్రీధర్ రావు, డాక్టర్ ఎ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎస్సారార్‌లో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

గణేశ్‌నగర్, మార్చి12: కరీంనగర్ ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో బీకాం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్ర మాలు అలరించాయి. బీకాం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫేర్‌వెల్‌డే నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, కామర్స్ హెచ్‌ఓడీ టి.రాజయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రమోద్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ ఎ.శ్రీనివాస్, డాక్టర్ వి.శ్రీనివాస్, డాక్టర్ ఉమా మహేశ్వరి, అంజనేయులు, ఎన్సీసీ ఆఫీసర్ పి.రాజు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం

సుభాష్‌నగర్, మార్చి 12: వనిత మైత్రి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సఖి సెంటర్ ఇంచార్జి లక్ష్మి, బార్ కౌన్సిల్ అసోసియేషన్ మహిళ రిప్రజెంటేటివ్ హేమలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అభివృద్ధిలో అంతర్భాగం చేస్తూ మహిళలను ప్రోత్సహించాలన్నారు.

మహిళలు, బాలికలకు నిర్ణయాధికారం ఇవ్వా లన్నారు. భద్రత, నాణ్యమైన విద్య, శిక్షణ క్రీడల్లో భాగ స్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సాధికారత కో ఆర్డినేటర్ శ్రీలత, ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటి ప్రతినిధి ఆశ, స్వాతి మహిళ సంఘం ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్, అధ్యక్షురాలు విజయలక్ష్మి, ప్రోగ్రాం మేనేజర్ మహిపాల్, బోర్డు మెంబర్ సంపత్ పాల్గొన్నారు.

బీఎడ్ పరీక్ష ఫీజు ఈనెల 22లోగా చెల్లించాలి

గణేశ్‌నగర్, మార్చి12: ఎస్‌యూ పరిధిలోని బీఎడ్ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా పరీక్ష రుసుం చెల్లించడానికి 22వ తేదీ తుది గడువు అని యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వి శ్రీరంగప్రసాద్ తెలిపారు. 300 రూపాయల అపరాధ రుసుంతో 27 వరకు పరీక్ష రుసుం చెల్లించాలని ఆయన తెలిపారు. ఈ పరీక్షలు ఏప్రిల్ నెలలో నిర్వహించ నున్నారు.

'ఎయిర్‌పోర్టులకు దీటుగా రైల్వే స్టేషన్ల అభివృద్ధి'



కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో వన్‌స్టేషన్ వన్‌ప్రొడక్ట్‌ను ప్రారంభిస్తున్న స్టేషన్ మేనేజర్ రవీందర్, కార్పొరేటర్ శ్రీనివాస్

కరీంనగర్‌రూరల్, మార్చి 12: భారత ప్రధాని నరేంద్రమోదీ రైల్వే స్టేషన్లను ఎయిర్ పోర్టులకు దీటుగా అభివృద్ధి చేస్తున్నారని కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని రైల్వే స్టేషన్‌లో వన్‌స్టేషన్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా రైల్వేస్టేషన్‌లలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ విధానం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించగా కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో స్థానిక నాయకులు, రైల్వే అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో ఉత్పత్తి స్టాళ్ల ప్రారంభం కార్య క్రమం చేపట్టారన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలోని రైల్వేలను ఎంతో ఆధునీకరిస్తున్నా రన్నారు. ప్రయాణికుల కోసం బుల్లెట్ రైలు, వందేభారత్‌రైళ్లు తీసుకువచ్చిన ఘనత బీజేపీ మోదీ ప్రభుత్వానిదేనన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రైల్వే స్టేషన్లను తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈకార్య క్రమంలో రైల్వేస్టేషన్ మేనేజర్ రవీందర్, అడిషనల్ ఇంజనీర్ నవీన్ కుమార్, వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ విష్ణు, కమర్షియల్ సూపర్‌వైజర్ యు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంఎడ్ పరీక్ష ఫీజు ఈనెల 20లోగా చెల్లించాలి

గణేశ్‌నగర్, మార్చి12: ఎస్‌యూ పరిధిలోని ఎంఎడ్ మొదటి మరియు మూడో సెమిస్టర్ విద్యార్థులకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా పరీక్ష రుసుం చెల్లించడానికి 20వ తేదీ తుది గడువు అని ఎస్‌యూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వి శ్రీరంగప్రసాద్ తెలిపారు. 300 రూపాయల అపరాధ రుసుంతో ఈనెల 23వరకు పరీక్ష రుసుం చెల్లించాలని ఎస్‌యూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వి శ్రీరంగప్రసాద్ తెలిపారు. ఎంఎడ్ మొదటి మరియు మూడో సెమిస్టర్ ఎరీక్షలు ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నారు.

ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మ దహనం



ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

గణేశ్‌నగర్, మార్చి12: కేరళ యూనిర్సిటీలో రెండో సంవత్సరం చదువుతున్న జేఎస్ సిద్ధార్థ్ దారుణ హత్యకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శాతవాహన యూనివర్సిటీ ముందు దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ కాలేజీలో ఉరి వేసుకున్న కేరళ విద్యార్థిని ప్రేమికుల రోజు ఫిబ్రవరి 14న సీనియర్లతో కలిసి డ్యాన్స్ చేసినం దుకు చిత్రహింసలు పెట్టారని ఆరోపించారు. మూడు రోజుల పాటు మూకు మ్మడి విచారణ, క్రూరమైన దాడి, తీవ్రమైన మానసిక హింసల తర్వాత అతను కళాశాల హాస్టల్ టాయి లెట్లో ఉరివేసుకుని కనిపిం చాడని అన్నారు. ప్రధాన నింది తులు కేరళ అధికార పార్టీ అయిన సీపీఐ (ఎం) విద్యార్థి సంస్థ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆఫీస్ బేరర్లని దీంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం నిందితుల పట్ల మెతక వైఖరిని అనుసరిస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు స్టేట్ లా ఫారమ్ కో-కన్వీనర్ ప్రమోద్, నగర కార్యదర్శి నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధు, శ్రీ వర్ధినా, నాగరాజు, సాయి చరిత్ర పాల్గొన్నారు.

ఎల్ఎండీ అతిథి గృహానికి మాజీ సీఎం కేసీఆర్



కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాపూర్, మార్చి12: కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన కదనభేరి సభకు హాజరైన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరుగు ప్రయాణంలో ఎల్ఎండీ కాలనీలో గల ఇరిగేషన్ శాఖ అతిథి గృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎల్ఎండీ అతిథి గృహం వద్ద కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌తో పాటు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు జీ.వి.రామకృష్ణారావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు తుమ్మనపల్లి శ్రీని వాస్ రావు, నాయకులు పెట్టం రమేష్ కేసిఆర్‌కు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం కొద్ది సేపు అతిథి గృహంలో ముఖ్య నాయకులతో కేసీఆర్ మాట్లాడారు. కరీంనగర్‌లో నిర్వహించిన కదనభేరి సభ విజయవంతం అయింద ని అన్నారు. సర్వేలలో ఎంపీగా వినోద్‌కుమార్ గెలుపు ఖాయం అని వచ్చాయని, ఇంకా కష్టపడితే ఎక్కువ మెజారిటీతో గెలిచే అవకాశం ఉంటుందని దానికి దగ్గ ట్టుగా అందరూ కష్టపడాలని సూచించారు. అనంతరం కేసీఆర్ హైదారాబాద్ తిరిగి వెళ్లారు. కేసీఆర్‌తో పాటు ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కడియం శ్రీహరి, మేయర్ సునీల్‌రావు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, పెట్టం రమేష్, అంజిరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభం



ఉపాధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, మార్చి 12: మండలంలోని ఆర్నకొండ, రాగంపేట, రెవెల్లి, దేశాయిపేటలో మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో గుర్రం నీరజ,కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పురం రాజేశం, ముద్దం తిరుపతి, ముద్దసాని రంగన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు చిగురుమామిడిలో మంత్రి పొన్నం పర్యటన

చిగురుమామిడి,మార్చి12: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం చిగురుమామిడిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమా లకు శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి మంగళ వారం తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఎలాంటి సమావేశాలకైనా అనుమతి తప్పనిసరి : ఏసీపీ

శంకరపట్నం, మార్చి 12: ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత నిర్వహించే ఎలాంటి సమావేశమైనా అనుమతి తప్పనిసరి అని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ అన్నారు. మంగళవారం శంకరపట్నం మండలం కేంద్రంతో పాటు తాడికల్ గ్రామంలో పోలీసులు, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో అసభ్యక రమైన, రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు. ఎన్నికల సమయంలోని చిన్న చిన్న కేసులే జీవితాంతం ఇబ్బందులకు గురిచేస్తాయన్నారు. కార్యక్రమంలో హుజూరాబాద్ రూరల్ సీఐ వెంకట్, కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం, పోలీసులు, కేంద్ర బలగాలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం, మార్చి 12: గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మండలం అభివృద్ధికి నోచుకోలేదని, గత పాలకులు విస్మరించిన అభివృద్ధి పనులు పూర్తి చేసి కాంగ్రెస్ చేతల ప్రభుత్వమని నిరూపిస్తామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనా రాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ లింగాల మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావే శానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వ తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని మండలంలో ఉన్న సమస్యలను త్వరిత గతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. మండల డబుల్ రోడ్డు నిర్మాణా నికి సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేయించానని ఎమ్మెల్యే కవ్వంపల్లి అన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల ను తెలుసుకొని నివేదిక అందజేయాలని అధికారులకు సూచించారు. మండలం లోని ఆర్‌అండ్‌బి రోడ్లు శిథిలావస్థకు వచ్చాయని వాటన్నింటినీ అధికారులు గుర్తించి వెంటనే సమాచారం ఇస్తే రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. తాగునీటికి గ్రామా లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాలను లబ్దిదారులందరికీ అందేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో శంకర్, తహశీల్దారు భిక్షపతి, ఎస్ఐ నరేష్, ఎంపీవో నర్సింహా రెడ్డి, ఏవో కిరణ్మయి, ఎంపీటీసిలు, ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గణిత అధ్యాపకుల పోస్టుకు రాతపరీక్ష

కరీంనగర్ రూరల్, మార్చి 12: తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల నగునూరులో గణితం బోధించుటకు రాత పరీక్ష ఈనెల 15న నిర్వహిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి సమత ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో గణితం బోధించుటకు మహిళా అతిథి అధ్యాప కుల పోస్టుకు అర్హులు హాజరు కావాలన్నారు. రాత పరీక్ష, డెమో ఇంటర్వ్యూకు పీజీ ఉత్తీర్ణత శాతం బోధన అనుభవం నెట్/సెట్ అర్హతల కలిగిన అభ్యర్థులు 15వ తేదీన ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు కలెక్టర్ కార్యాలయంలో వారధిలో దరఖాస్తు చేసుకుని 15న ఉదయం 9 గంటలకు కళాశాలలో హాజరు కావాలన్నారు.

డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, మార్చి12 : డీఎస్సీలో భాగంగా ఎస్జీటీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు ఈనెల 14 నుంచి 22 వరకు www.tsbcstudycircle. cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. రిజర్వేషన్, ఇంటర్,డైట్, టెట్‌లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు.

నేడు సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు

కరీంనగర్‌స్పోర్ట్స్, మార్చి12: పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా సాఫ్టబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ బాలురు, బాలికల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సాఫ్టబాల్ అసోసి యేషన్ నిర్వహణ కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని ఆసక్తి గల సాఫ్టబాల్ క్రీడాకారులు అర్హత ధ్రువపత్రా లతో బుధవారం సాయంత్రం మూడు గంటలకు అంబేద్కర్ స్టేడియం నందు హాజరుకావలెను ఎంపికైన క్రీడాకారులు బాలికల జట్టు ఈనెల 14,15,16, తేదీలలో అదిలాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి సాఫ్టబాల్ పోటీలలో, బాలుర జట్టు ఈనెల 17,18,19 న మెదక్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి సాఫ్టబాల్ పోటీలలో పాల్గొంటారు. ఇతర వివరాలకు 9700517852 సంప్రదించండి

గౌరీశంకరాలయ హుండీల లెక్కింపు

కరీంనగర్ కల్చరల్, మార్చి12: నగరంలోని పాతబజార్ గౌరీశంకరాలయ హుండీలను ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్ పాము సత్యనారాయణ పర్యవేక్షణలో మంగళవారం లెక్కించగా సెప్టెంబరు-23, 19వ తేదీ నుంచి మార్చి-24, 12వ తేదీ వరకు మూడు లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల పది రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈఓ వుడుతల వెంకన్న తెలిపారు. లెక్కింపులో ఈఓ, ఇన్స్‌పెక్టర్‌తో పాటు ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త ప్రొద్దుటూరి శ్రీనివాస్, అర్చకులు పురాణం మహేశ్వరశర్మ, పురాణం శ్రీనివాసశర్మ, సిబ్బంది, గోవిందపతి శ్రీవారి సేవాసమితి కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

16న ఆలయాల హుండీల లెక్కింపు

కరీంనగర్ కల్చరల్, మార్చి12: నగరంలోని దేవాదాయశాఖ పరిధిలోని కట్టరాంపూర్ అభయాంజనేయస్వామి ఆలయ హుండీ లను శనివారం ఉదయం 9 గంటలకు, ఆదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రశాంతనగర్ ప్రసన్నాంజ నేయస్వామి దేవాలయ హుండీలను లెక్కించేందుకు సహాయ కమీషనర్ ద్వారా అనుమతి పొందినట్లు ఆయా ఆలయాల ఈవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సకాలానికి ఆలయాల సిబ్బంది, బాధ్యులు హాజరు కావాలని, ఔత్సాహిక భక్తులు కూడా పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

విజయ సంకల్ప సమ్మేళనానికి తరలిన బీజేపీ నాయకులు

భగత్‌నగర్, మార్చి 12: హైదరాబాద్‌లో మంగళవారం బీజేపీ సోషల్ మీడియా వలంటీర్ సమావేశానికి కరీంనగర్ బీజేపీ నాయకులు తరలివెళ్లారు. బూత్, ఆపై స్థాయి నాయకులతో జరిగిన విజయ సంకల్ప సమ్మేళనానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా హాజరైన సమావేశానికి భారీ ఎత్తున కరీంనగర్ బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మీడియా బాధ్యులు కటకం లోకేష్, బొంతల కళ్యాణ్‌చంద్ర, సోషల్ మీడియా ప్రతినిధులు ఉప్పరపల్లి శ్రీనివాస్, వినోద్, ప్రఫుల్, అరవింద్, నవీన్, భరత్, గాయత్రి చైతన్య, వెంకటసాయి, అజయ్ పాల్గొన్నారు.

● సంక్షిప్త సమాచారం..

● రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో మంగళవారం స్థానిక పోలీసులు రేషన్ బియ్యం పట్టుకు న్నారు. మిరియాల సమ్మయ్య అనే వ్యక్తి ఇంటిలో ఏఎస్ఐ అనంతరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వ హించి 16 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకుని కేసు నమోదు చేసి నట్లు ఎస్ఐ సురేందర్ తెలిపారు.

● వీణవంక: మండలంలోని కొండపాక గ్రామనికి చెందిన మ్యాకల సమ్మయ్య సోమవారం మధ్యాహ్నం ఇం ట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదని ఆచూకీ కోసం వెతికినా దొరకలేదని కూమారుడు మ్యాకల శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

●సైదాపూర్: మండలంలోని వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ పుస్త క మిత్ర రీడ్‌టులీడ్ కార్యక్రమంలో భాగంగా రూ. 50వేల విలువ చేసే 350 పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంఈవో వెంకట నర్సింహారెడ్డి, ఎన్నారై వాసవి అసోసి యేషన్ ప్రతినిధులు చిట్టిమల్ల రవికుమార్, చిట్టిమల్ల నర్స య్య, పుస్తక మిత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● జమ్మికుంట రూరల్: సికింద్రాబాద్ నుంచి దానాపూర్ వెళ్లే పాట్నా ఎక్స్‌ప్రెస్ రైలును జమ్మికుంట రైల్వేస్టేషన్లో ఆపడం పట్ల జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వేముల రాజశేఖర్‌రెడ్డి, కొత్తగట్టు రాజేష్, మడిపల్లి అశోక్, మేకల రత్నం, సంగ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

● హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యా ర్థులకు ఎంపీటీసీ సరిత జైపాల్‌రెడ్డి పరీక్ష ప్యాడ్లు, పెన్ను లు, వాటర్ బాటిళ్లు, పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్ర మంలో ఎంఈవో కేతిరి వెంకట నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ మంద మంజుల, హెచ్ఎం భూపతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● మానకొండూర్: లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బా లాజీనగర్ ఆధ్వర్యంలో అన్నారంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 80 మం దికి వైద్య పరీక్షలు నిర్వహించగా 20 మందికి ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు.

● చొప్పదండి: తమ గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని రాగంపేట ఎంపిటీసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రం అందించారు.

● చొప్పదండి: మండలంలోని రాగంపేట జడ్పీ స్కూల్ విద్యార్థి టి.విశాల్ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ 53 కిలోల విభాగంలో ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతి సాధిం చాడు.ఇటీవల సంగారెడ్డిలో పోటీలలో విశాల్ పాల్గొన్నాడు.

- చొప్పదండి: పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధిం చాలని చొప్పదండి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడు వైద్యుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో మాట్లాడారు.

● గంగాధర: పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో జనార్ధన్‌రావు అన్నారు. మంగళవారం ఆయన గట్టుబూత్కూర్ జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించారు.